# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.21.10.2018.**

## విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళి

దేశ భద్రత కోసం అరాచక శక్తులను అణచివేసి, ప్రజా శాంతి భద్రతలను పరిరక్షించటానికి ధైర్య సాహసాలు ప్రదర్శించి ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగనిరతికి గుర్తుగా వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ది.21.10.18న విజయవాడ బందర్‌రోడ్డు నందున్న ఇందిరాగాంధీ మున్సిపల్‌స్టేడియంలో పోలీసు అమర వీరుల సంసర్మణ దినం సందర్భంగా స్మృతి పరేడ్ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు హాజరుకాగా, రాష్ట్ర డిజిపి శ్రీ ఆర్.పి.ఠాకూర్ ఐపిఎస్ మరియు పోలీసు ఉన్నతాధికారులు ఆయనకు సాధరస్వాగతం పలికారు. అనంతరం స్మారకస్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి వారికి శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేయడం జరిగింది. తొలుత జరిగిన స్మృతి పరేడ్‌లో సాయుధ పోలీసు సిబ్బంది తుపాకులను క్రిందికి దించి అమర పోలీసులకు నివాళి అర్పించి మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా "అమరులు వారు" అనే పుస్తకాన్ని మరియు పోలీసు అమరవీరులపై రూపొందించిన గీతాల సి.డి.ని సిఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా ముఖ్య మంత్రి గారు మాట్లాడుతూ.... పోలీసు ఉద్యోగం నిరంతరం వత్తిడులతో కూడుకుని కుటుంబాలతో కూడా సరిగ్గా గడపలేరని, అటువంటి సందర్భాల్లో పోలీసుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. రాష్ట్ర విభజన అనంతరం చాలా ఇబ్బందులు ఉన్నప్పటికీ పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి వారికి ఎక్కడా ధోకా లేకుండా చూస్తానని హామీఇచ్చారు. అదే సమయంలో పోలీసులు కూడా ఎక్కడైనా ధైర్యంగా ముందుకు వెళ్లి నీతి, నిజాయితీతో ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడవలసిందిగా కోరారు. ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగిస్తున్నారని, అదే క్రమంలో సంఘ విద్రోహ శక్తులు కూడా ఆధునిక సాకేతిక పరిజ్ఞానాన్ని పలు విధాలుగా ఉపయోగిస్తున్నారి, ప్రస్తుతం సైబర్ భద్రత అనేది ఒక చాలెంజ్‌గా తయారైందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం సెల్‌ఫోన్ మానవ మనుగడలో ఒక భాగమై, సెల్‌ఫోన్ లేకుండా ఏపనీ జరగని పరిస్థితులు వచ్చాయన్నారు. ఇటీవల జరిగిన తుఫాను సందర్భంలో ముఖ్యంగా యువత తమ సెల్‌ఫోన్ చార్జింగ్ కోసం అడిగే పరిస్థితులు గమనించిన తరువాత సెల్‌పోన్‌కు ఎంత ప్రాముఖ్యత ఉందో అర్ధమవుతుందన్నారు. కాబట్టి ఈ రోజున డ్రోన్స్, సీసీ కెమేరాలు, బాడీవార్న్ కెమేరాలు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం తదితర టెక్నాలజీని పెద్ద ఎత్తున వినియోగించుకుని ముందుకు వెళుతున్నామని, అవతలి వ్యక్తులు ఆధునిక టెక్నాలజీ ఉపయోగిస్తున్న సమయంలో మనం ఆ టెక్నాలజీని వినియోగించుకోకపోతే మనం వెనుకబడటమే కాకుండా మనల్ని దెబ్బతీసే పరిస్థితి వస్తుందనే విషయాన్ని గుర్తు పెట్టుకుని అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కొన్ని దేశాల్లో సీసీ కేమేరాలతో పాటు రోబో తదితర అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారని, ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రపంచంలో అనుసరిస్తున్న ప్రతి టెక్నాలజీలను అందిపుచ్చుకుని వాటిని వినియోగిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఏ కార్యాలయానికి వెళ్ళకుండా ఏ ఒక్కరిని సంప్రదించకుండానే, మధ్య వర్తులు, దళారులు అవసరం లేకుండా ఒక సెల్‌ఫోన్‌తోనే ప్రభుత్వ, ప్రైవేటు ఇతర పనులు పూర్తి చేసుకునే పరిస్థితులు వస్తాయని, అలాంటి పరిణామాలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతుందన్నారు.

ప్రస్తుతం నేరాల స్వభావం పలు విధాలుగా మారుతూ వస్తుందని, చిన్నపిల్లలు కూడా అసభ్యకర చిత్రాలు చూడటం వలన శాంతి భద్రతల సమస్యలు తలెత్తే పరిస్థితులు వస్తున్నాయన్నారు. అలాగే ఆడ పిల్లలపైన అఘాయిత్యాలు జరుగుతున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. విలువైన అటవీ సంపద ఎర్ర చందనాన్ని కూడా అక్రమంగా తరలించే స్మగ్లర్లు ప్రస్తుతం తయారయ్యాయ్యారని, అక్రమ రవాణాకు సంబంధిచి ప్రాణాలు లెక్కచేయకుండా పోలీసులు వీరోచితంగా పోరాడాడి ప్రభుత్వ ఆస్థులను రాత్రింబవళ్ళు కాపాడుతూ వస్తున్నారని ఆయన అభినందించారు. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా పోలీసులు అత్యంత చురుగ్గా, సమర్ధవంతంగా వ్యవహరిస్తూ తద్వారా విజిబుల్ పోలీసింగ్‌ను తీసుకువచ్చేందుకు కృషి చేయాలని, సంఘటన జరిగినప్పుడే కాకుండా ఏసమయంలోనైనా తప్పు చేస్తే పోలీసులు పట్టుకుంటారనే భయాన్ని నేరస్థుల్లో కలిగించి పోలీసులు శాంతి స్థాపనకు పాటుపడాలని ఆయా ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

*(మిగతా 2వ పేజీలో ....)*

అలాగే రాష్ట్ర డిజిపి శ్రీ ఆర్.పి.ఠాకూర్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ....పోలీసులకు మరియు దేశ ప్రజలకు ఈరోజు ఒక ముఖ్యమైనదని, భారత్, చైనా సరిహద్దుల్లో విధి నిర్వహణలో ఉన్న 10 మంది వీర జవానులు శత్రువులతో పోరాడుతూ వీరమరణం పొందారని, వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు వీరులకు నివాళి అర్పిస్తూ సంస్మరణా దినంగా జరుపుకుంటూ వారి త్యాగాలను గుర్తు చేసుకుంటున్నామని ఆయన తెలియజేశారు.

తమ వ్యక్తిగత జీవితాలను దేశం కోసం మరియు ప్రజల కోసం అంకితం చేయడం పోలీసు విధి నిర్వహణలో భాగంగా పేర్కొన్నారు. ఏ ఆపద వచ్చినా పోలీసులు ఉన్నారనే ధైర్యంతో ఉండే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడం కోసం పోలీసులు బాధ్యతగా పని చేస్తున్నారన్నారు. పోలీసులకు తమ కుటుంబాల కంటే ప్రజలకు సేవ చేయడం, ప్రజలకు సంతోషం మరియు క్షేమాన్ని కలిగించడమే పోలీసు ఉద్యోగ ధర్మంగా భావించి, ప్రజల కోసం, దేశం కోసం పోలీసులు మరణానికి కూడా వెనుకాడకుండా విధులు నిర్వహిస్తున్నారని ఆయన తెలియజేశారు. ప్రజా భద్రతే కాక ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు దగ్గర అవుతూ, వారి కుంటుంబంలో సభ్యులమవుతున్నామన్నారు. కమ్యునిటీ పోలీసింగ్, చేరువ తదితర సామాజిక చైతన్య కార్యక్రమాల ద్వారా పోలీస్ విధుల్లో ప్రజలను భాగస్వాములుగా చేసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా ప్రజలకు దగ్గరై, వారిని పోలీస్ కుటుంబంలో సభ్యులుగా చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని ఆయన తెలియజేశారు. ఇటీవల తిత్లీ తుఫాన్ సహాయక చర్యల్లో పోలీసులు ప్రధాన పాత్ర పోషించడం జరిగిందని ఈ సందర్భంగా డిజిపి గారు గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులు సాంకేతికంగా మరియు శాంతి భద్రతల పరిరక్షణ కల్పించడం తదితర పలు అంశాల్లో ముందుండి, దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నారని, భవిష్యత్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని విరిగా ఉపయోగించి విజయం సాధించడంలో గౌరవ ముఖ్యమంత్రి గారు డైరక్షన్ ప్రకారం ముందుంటామని ఆయన ఆశించారు.

పోలీసుల కోసం ముఖ్యమంత్రి గారు చేస్తున్న సహాయ, సహకారాలు మరువలేనివని, ఉద్యోగులకు ఉత్తమ సధుపాయాలు అందించడం కోసం వారు ఇస్తున్న సహకారం చాలా గొప్పదిగా ఆయన పేర్కొన్నారు. దీర్ఘకాలంగా పోలీస్ శాఖ ఎదురు చూస్తున్న అనేక సమస్యలు ముఖ్యమంత్రి గారి సహకారంతో పరిష్కారమయ్యాయన్నారు. అలాగే సర్వీస్ సమస్యలు, పదోన్నతులు వారి చొరవతో పరిష్కారమవుతున్నాయని, వీటితో పాటు గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ మధ్య కాలంలో హోంగార్డులకు జీతాలు పెంచడమే కాకుండా వారికి అనేక సౌకర్యాలు కల్పించి సహాయం చేసిన విషయాన్ని మరువలేనిదన్నారు.

కార్యక్రమానికి రాష్ట్ర హోంశాఖా మంత్రి వర్యులు శ్రీ నిమ్మకాయల చిన్నరాజప్ప గారు, రాష్ట్ర డిజిపి శ్రీ ఆర్.పి.ఠాకూర్ ఐపిఎస్, ప్రిన్సిఫల్ సెక్రటరి హోమ్ శ్రీమతి ఎ.ఆర్.అనురాధ, ఇంటిలిజెన్స్ ఛీఫ్ శ్రీ ఎ.బి.వెంకటేశ్వర రావు, నగర పోలీస్ కమీషనర్ శ్రీ శ్రీ సి.హెచ్.ద్వారకాతిరుమలరావు ఐపిఎస్ గారు, పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ శ్రీ నాగుల్ మీరా, కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీకాంతం, పోలీసు ఉన్నతాధికారులు, రాష్ట్ర మంత్రులు, ఎం.పి.లు, ఎం.ఎల్.ఏ.లు, ఎం.ఎల్.సి.లు, ప్రజా ప్రతినిధులు, పదవీ విరమణ చేసిన అధికారులు, ప్రముఖులు హాజరై స్మారక స్థూపం వద్ద పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి నివాళి అర్పించారు.

అలాగే 6వ బెటాలియన్ ఏపిఎస్పి అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ పి.వి.హనుమంతు గారు పరేడ్ కమాండర్గా కార్యక్రమానికి నేతృత్వం వహించగా కాకినాడ, విజయనగరం, మంగళగిరి, వెంకటగిరి, విశాఖపట్నం, విజయవాడ సిటీ, గుంటూరు, ఏలూరు రేంజ్ల బెటాలియన్ల ఏపిఎస్పి మరియు రిజర్వు పోలీసు దళాలు, ట్రాఫిక్ పోలీసులు పరేడ్లో పాల్గొనడం జరిగింది.

అలాగే కార్యక్రమంలో విజయవాడ క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా&ఆర్డర్ డిసిపి-1 శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి, డిసిపి శ్రీమతి ఉదయ రాణి, సీటీ స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి శ్రీ ఎల్.టి.చంద్రశేఖర్ మరియు పలువురు ఏడిసిపిలు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొని పోలీసు అమరవీరులకు జోహార్లు అర్పించి నివాళి తెలియజేశారు.

-- xx --